క్లుప్తంగా

నేడు రావివలసలో స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: మండలంలోని రావివలస, చిన వెంకటాపురం గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

బూర్జ మండలంలో..

బూర్జ: మండలంలోని కొల్లివలస గ్రామ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో మండలానికి సంబంధించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం గురువారం హాజరుకానున్నారు. ఈ మేరకు ఆమదాలవలసలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ మోహనరావు

సరుబుజ్జిలి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పాలవలస సర్పంచ్ గజ్జన మోహనరావు అన్నారు. పాలవలస సచివాలయం ఆవరణలో ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా బాలికల వాలీబాల్ పోటీలను బుధవారం ప్రారంభించారు. గ్రామ సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కూర్మవతారంలో వేంకటేశ్వరస్వామి



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి మూలవిరాట్‌ను బుధవారం కూర్మవతారంలో అలంకరించారు. ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించినట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు.

ఆసరా నిధులతో ఆర్థికాభివృద్ధి



మాట్లాడుతున్న ధనలక్ష్మి

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్ ఆసరా నిధులతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా నిధులను విడుదల చేస్తుందని, మహిళలు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఏపీఎం కూర్మారావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



వైఎస్సార్ బీమా అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: స్థానిక వెంకటేశ్వరనగర్‌కు చెందిన పసుపుల కృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతిడి భార్య కృష్ణవేణికి వైఎస్సార్ బీమా కింద రూ.లక్షను పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య బుధవారం అందించారు. సర్పంచ్ బూరల్లి శంకర్, వార్డు సభ్యుడు శివ తదితరులు ఉన్నారు.

రెండు పంచాయతీలకు కార్యదర్శుల నియామకం

పొందూరు: మండలంలోని తాడివలస, పెనుబర్తి పంచాయతీలకు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా పంచాయతీ కార్యదర్శులను (ఇన్‌చార్జ్) నియమించినట్లు బుధవారం ఎంపీడీఓ సీపాన హరిహరరావు తెలిపారు. తాడివలసకు బి.శ్రీనివాసరావు, పెనుబర్తికి బి.వెంకటరావును నియమించనట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు.

పింఛన్ల పెంపుతో.. లబ్ధిదారుల్లో ఆనందం

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస: పింఛన్ అందజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: పింఛన్ల పెంపుతో నిరుపేదల ముఖాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆమదాలవలస మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2,750 నుంచి రూ.3000లకు పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హతే ప్రామాణికంగా ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3 వేలకు సీఎం జగన్ పెంచారన్నారు. మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, సాదు కామేశ్వరరావు, శిల్లా మల్లికార్జునరావు, పార్టీ నాయకులు బొడ్డేపల్లి రమణమూర్తి, పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, ఎండ విశ్వనాథం, మామిడి రమేష్ కుమార్‌స సంపతిరావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ధైర్యం జనమే..

పోలాకి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధైర్యం జనమేనని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.3వేల పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కోవటం చంద్రబాబు, ప్రతిపక్షాలకు సాధ్యం కాదని తేల్చిచెప్పారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన ప్రజానాయకుడు సీఎం జగన్ అని అన్నారు. జిల్లాలోని ఎంపీతో సహా అన్ని ఎమ్మెల్యే స్థానాలను కైవశం చేసుకుంటామన్నారు. విశాఖపట్నం రాజధాని అయితే చూడలేని, కోవిడ్‌లో సైతం పేదలకు వైద్యం అందిచే విధానాన్ని అభినందించలేని, రైతులకు అండగా నిలబడితే తట్టుకోలేని, రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి పరిశ్రమలు ద్వారా యువతకు ఉపాధి అందించే ప్రయత్నాన్ని సైతం గుర్తించలేని టీడీపీ నాయకులు జనాల్లోకి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, ఎంపీడీఓ ఉషశ్రీ, వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.



పోలాకి: జై జగన్ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం



ఆమదాలవలస రూరల్: మాట్లాడుతున్న తహసీల్దార్ గణపతిరావు



కొత్తూరు: పాడలిలో రీసర్వేను ప్రారంభిస్తున్న సర్పంచ్ సాదుబాబు

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయడానికే రీసర్వే నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ గణపతిరావు అన్నారు. మండలంలోని తోటాడ గ్రామ రెవెన్యూ పరిధిలో బుధవారం భూముల రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలు, రైతుల జిరాయితీ భూములన్నింటినీ సర్వే చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధారాలతో సర్వేకు సహకరించాలన్నారు. తోటాడ రెవెన్యూలో (121 సర్వే నంబర్) రైతుల పేరుతో జిరాయితీ భూములు గతంలో ఉంటే.. ఇప్పుడు ప్రభుత్వ భూములుగా వెబ్‌ల్యాండ్‌లో చూపుతున్నాయని రైతులందరూ కలిసి ఫిర్యాదు చేశారు. తమ భూములకు చెందిన అన్ని హక్కు పత్రాలు తమ వద్ద ఉన్నాయని, రీసర్వేలో తప్పులు సరిచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సర్పంచ్ మెట్ట శారద, వైఎస్సార్‌సీపీ నాయకులు బెండి జయరాం, తాంద్ర ధనుంజయరావు పాల్గొన్నారు.

గూనభద్ర ఆర్ఆర్ కాలనీలో..

కొత్తూరు: గూనభద్ర ఆర్ఆర్ కాలనీ భూముల రీసర్వేను సర్పంచ్ పెదకోట సాదుబాబు బుధవారం ప్రారంభించారు. సర్వే బృందానికి భూ యజమానులు సహకరించాలన్నారు. ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్‌లు, ఫొటోలు అందజేయాలన్నారు.

63 నూతన పింఛన్లు మంజూరు

ఎల్.ఎన్.పేట: మండలంలోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో 63 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ ఆర్.కాశీప్రసాద్ బుధవారం తెలిపారు. కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను లబ్ధిదారులకు ఈ నెల నుంచి రూ.3వేల చొప్పున అందజేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికే మండలంలో 5,544 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. బొర్రంపేట గ్రామ సచివాలయం పరిధిలో ఐదుగురు, బొత్తాడసింగిలో నలుగురు, పెద్దకోట-1లో ఏడుగురు, పెద్దకోట-2లో ఏడుగురు, కరకవలసలో ఏడుగురు, గొట్టిపల్లిలో ఇద్దరు, చొర్లంగిలో నలుగురు, పెద్దకొల్లివలసలో ముగ్గురు, టి.కె.పురంలో ఆరుగురు, మిరియాపల్లిలో నలుగురు, రావిచెంద్రిలో ఇద్దరు, యంబరాంలో ఏడుగురికి పింఛన్లు మంజూరయ్యాయన్నారు.

7న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

సారవకోట: మండలంలోని అలుదు గ్రామంలో విజయాంభికా యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు చల్లా ఆనందరావు బుధవారం తెలిపారు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని, పరీక్ష 100 మార్కులకు ఉంటుందన్నారు. విద్యార్థులపై మొబైల్ ప్రభావం, ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు సమాజాభివృద్ధిలో యువజన సంఘాల పాత్రపై వ్యాసరచన పోటీలు 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 6వ తేదీ లోగా ఫోన్ 9704715741 నంబర్‌ను సంప్రదించి, రూ.10 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు స్వామీ వివేకానంద జయంతి రోజు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

దాతలు సహకరించాలి

హిరమండలం: సత్యసాయి మందిర నిర్మాణానికి దాతలు సహకరించాలని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు కోరారు. స్థానిక సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ సత్యసాయి మందిరం శిథిలావస్థకు చేరుకున్నందున పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ధ్యాన మందిరంతోపాటు నిత్య నారాయణసేవ, ఉచిత హాస్పిటల్, ఫిజియోథెరపీ విభాగాలను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధి లింగరాజు మాస్టారు, ప్రేమసాయి వద్ధాశ్రమం అధ్యక్షుడు అబ్బాయి, కోఆర్డినేటర్ సాయిబాబా, ఆశ్రమం ఇన్‌చార్జి ప్రహ్లాదపట్నాయక్, సేవా సమితి కన్వీనర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సరుబుజ్జిలి: పాలవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనకు శ్రీకారం చుడుతున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టంచేశారు. పాలవలస, పెదవెంకటాపురం, పాలవలస కాలనీ గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్లు అందజేశారు. వలంటీర్లు, సచివాలయం ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. గ్రామంలో పలురకాల సమస్యలు గురించి ప్రజలు స్పీకర్ దృష్టికి తెచ్చారు. వెంటనే అధికారులుతో మాట్లాడి పరిష్కార మార్గాన్ని సూచించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి, పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, పాలవలస, రావివలస సర్పంచ్‌లు గజ్జన మోహనరావు, వండాన కృష్ణ, ఎంపీడీఓ మురళీమోహన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

సారవకోట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని చిన్నకిట్టాలపాడు సచివాలయం పరిధిలో జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య ఆధ్వర్యంలో పాప్పంగి, కురిడింగి, సవర కురిడింది, వెంకంపేట, బొంతు, చిన్నకిట్టాలపాడు, సవరబొంతు, బొంతుగూడల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వర్షం పడితే జాతీయ రహదారిపై నీరు నిల్వ ఉంటుందని, దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కురిడింగి గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఈ సమస్య పరిష్కరించుకునేలా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. మాజీ జెడ్పీటీసీ ధర్మాన పద్మప్రియ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, బాడాన కృష్ణారావు, శంకర బాబు, ఇసై షణ్ముఖరావు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, లైవ్ స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, రావాడ శ్రీనివాసరావు, పల్లి కృష్ణారావు, రంజిత్, వెలమల సింహాచలం, గొర్లె ఢిల్లీరావు, వీరభద్రరావు, చిన్న ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



సారవకోట: కురిడింగిలో సంక్షేమ పథకాల లబ్ధిపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సావిత్రీబాయి పూలే స్ఫూర్తిప్రదాత



పాతపట్నం: ఎమ్మార్సీ ఆవరణలో ఉన్న సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: బాలికల ఉన్నత పాఠశాలలో ఆమదాలవలస రోటరీ క్లబ్ సమకూర్చిన బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం వేణుగోపాలరావు



కొత్తూరు: గులివిందలపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న హెచ్ఎం శాంతారావు, ఉపాధ్యాయులు



పాతపట్నం: కొరసవాడ హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్ఎం సింహాచలం



హిరమండలం: కిట్టాలపాడు పాఠశాలలో ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



పొందూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జీవితం గురించి వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలోని కేజీబీవీలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రీబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. సావిత్రీబాయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ బాలికల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



పొందూరు: గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న జూనియర్ వెటర్నరీ అధికారి, సిబ్బంది



కొత్తూరు: పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న వైద్యుడు హరికృష్ణ

పొందూరు: మండలంలోని రాపాక గ్రామంలో గ్రామీణ పశువైద్య కేంద్రం పరిధిలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను బుధవారం వేశారు. 150 పశువులకు ఈ టీకాలను వేసినట్లు పశువైద్యాధికారి పి.పద్మావతి తెలిపారు. జూనియర్ వెటర్నరీ అధికారి పి.బంగారుతల్లి, ఏహెచ్ఏ బి.స్వాతి, సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: గాలికుంటు వ్యాధి టీకాలను పశువులు, మేకలు, గొర్రెలకు వేయించుకోవాలని కొత్తూరు సామాజిక పశు ఆరోగ్య కేంద్రం ఏడీ జి.నారాయణరావు పాడి రైతులకు సూచించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమం ఈ నెల రెండో తేదీ నుంచి నెలాఖరు వరకు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కొత్తూరులో బుధవారం గాలికుంటు వ్యాధి టీకాలను ఏడీ, మండల పశువైద్యాధికారి హరికృష్ణ వేశారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షతలు

నరసన్నపేట: అయోధ్య అక్షత అభియాన్ కార్యక్రమం నరసన్నపేట టౌన్‌లోని జోగిపేట ప్రాంతంలో బుధవారం నిర్వహించారు. సామాజిక సమరసత వేదిక విభాగం ప్రతినిధి పెంటా హాటకేశం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాటకేశం మాట్లాడుతూ ఇంటింటికీ అక్షతలు అందజేసేందుకే ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్, సమరసత వేదిక, ఆర్ఎస్ఎస్, ఇతర ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు బాధ్యతగా నిర్వహిస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కె.ఎల్.ఎస్.మూర్తి, కస్పా ప్రసాద్, భాస్కర బట్ల జగదీష్ శర్మ, కోరాడ వేణుగోపాల గుప్త, గీతా మందిరం అర్చకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సారవకోటలో..

సారవకోట: ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రతిష్ట పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ అక్షతలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని అభ యాంజనేయ స్వా మి ఆలయంలో భద్రపర్చిన ఈ అక్షతలను గ్రామాలకు చేర్చారు. వీటిని ఆయా గ్రామా ల్లోని ఆలయాల్లో భద్రపర్చి పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 5వ తేదీ నాటికి పంపిణీ కార్యక్రమం ముగించాలని మండల ప్రముఖ్ వాన యర్రయ్య సూచించారు.